షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

1 St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 138 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 02 ఏప్రిల్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 138 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 02 April 2025 PAGES : 8 PRICE : 3/-

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

అమరావతి



నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తరువాయి 2లో...

# మచ్చలేని స్వచ్ఛమైన నేత ఎమ్మెల్యే ఏలూరి



- పర్చూరును టిడిపి కంచుకోటగా మార్చాడు
- ఎనర్జిటిక్ నేతగా ఎమ్మెల్యే ఏలూరి కితాబు
- నమ్మకాన్ని నిలబెట్టాడు వెనుతిరిగి చూడలేదు
- సాంబశివరావు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- ఏలూరి అడిగిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా
- పేదల కోసం సంపద సృష్టిస్తాం
- పేదరికం నిర్మూలనకే పీ4
- బటన్లు నొక్కామంటున్నారు..

వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం

- అనవసర విమర్శలు చేసే వారిని నిలదీయాలి
- కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో

సీఎం చంద్రబాబు

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఏప్రిల్ 1)**

మచ్చలేని రాజకీయ నేతగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని, ఎప్పుడు ఎనర్జిటిక్ గా ఉత్సాహంగా పనిచేస్తుంటారని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఎమ్మెల్యే ఏలూరి ఒక మంచి నాయకత్వ పటిమ గల నాయకుడని కొనియాడారు. సమర్థవంతమైన నేతగా ఎమ్మెల్యే ఏలూరి నాయకులు కార్యకర్తలకు నమ్మకాన్ని కలిగించారని చంద్రబాబు పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తూ సమర్థవంతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఎమ్మెల్యే ఏలూరి విజయవంతంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకులు ఉన్నచోట పెద్ద పెద్ద ఎత్తున మెజారిటీ వస్తుంది... దానికి ఎమ్మెల్యే ఏలూరి ఉదాహరణ అన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి సాంబశివరావు కంచుకోటగా మార్చాడని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పనిచేసుకుంటూ వెళ్ళమని చెప్పానని పనిచేసుకుంటూ ప్రజలతో నాయకులతో మమేకమై సమర్థతను నిరూపించుకున్నారు... ఆ తర్వాత వెను తిరిగి చూడలేదు... నా నమ్మకాన్ని నిలబెట్టాడనీ మూడుసార్లు విజేతగా నిలిచాడని పేర్కొన్నారు. యువ నేతలను తయారు చేయడంలో ఉత్సాహంగా పనిచేయడంలో ఏలూరి ఆదర్శం అన్నారు. ఎప్పుడు నియోజకవర్గ సమస్యలపై పెద్ద ఫైలు తీసుకొని వస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ఉంటాడని చంద్రబాబు పేర్కొన్నారు . ఏలూరి అడిగిన ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదని పరిష్కరిస్తానని ప్రకటించారు. సాంబశివరావు మరెన్నో విజయాలు సాధించాలి.... ఎప్పుడు అండగా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. మృతి చెందిన పద్మ కుటుంబానికి తనతో పాటు పూర్తి సహకారం అందించారని ఆ కుటుంబానికి అండగా నిలిచాడన్నారు.

**ర్యాంకింగ్‌లో పర్చూరు భేష్...**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నిటిలో అగ్రగామిగా నిలిచాడు... ఇక్కడ కూడా వెనుకబాటులో లేరు... తరువాయి 2లో...




## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

**కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం**
**ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల**
**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**



రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు.

ఇందులో కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

**ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ బియ్యం ఎగుమతులు**

ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు కొత్త సారథి?

ఢిల్లీ:



భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సమాచారం. వచ్చే వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల పేర్లను ప్రకటించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించాక పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం.. మిగతా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషి చేస్తోంది. భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే.. 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికిముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే, ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హరియాణా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, తరువాయి 2లో...

## గుడ్ న్యూస్... భారీగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర

**గ్యాస్ సిలిండర్ ధరలను సవరించిన ఆయిల్ కంపెనీలు**
**రూ. 41 తగ్గిన 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధర**
**హైదరాబాద్ లో సిలిండర్ ధర రూ. 1,985**

దేశ వ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర భారీగా తగ్గింది. 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను ఆయిల్ కంపెనీలు ఏకంగా రూ. 41 తగ్గించాయి. ఈ మేరకు అధికారికంగా ప్రకటన వెలువడింది. ప్రతి నెల 1వ తేదీన గ్యాస్ ధరలను ఆయిల్ కంపెనీలు సవరిస్తూ ఉంటాయి. ఇందులో భాగంగానే ఈరోజు (ఏప్రిల్ 1) ధరలను సవరించాయి. తరువాయి 2లో...



## అంతరిక్షం నుంచి ఇండియా అద్భుతంగా కనిపించింది

**సునీతా విలియమ్స్**

**హిమాలయాలు అద్భుతంగా కనిపించాయన్న సునీత**
**త్వరలోనే ఇండియాకు వెళ్లాలనుకుంటున్నానని వెల్లడి**
**తనలో భారత్ మూలాలు ఉండటం గర్వంగా ఉందని వ్యాఖ్య**



దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ ఇటీవలే భూమి మీద సురక్షితంగా అడుగుపెట్టారు. తాజాగా నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్ లో అంతరిక్షంలో అనుభవాలను వీరు పంచుకున్నారు. అంతరిక్షం నుంచి భారత్ ఎలా కనిపించిందనే ప్రశ్నకు సమాధానంగా చాలా అద్భుతంగా కనిపించిందని సునీత చెప్పారు.

తాము హిమాలయాల మీద నుంచి వెళ్లిన ప్రతిసారి... మంచు పర్వతాల అందాలను విల్మోర్ కెమెరాలో బంధించారని సునీత తెలిపారు. హిమాలయాలు అత్యద్భుతం అని చెప్పారు. గుజరాత్, ముంబై వంటి ప్రాంతాల మీద నుంచి వెళుతున్నప్పుడు తరువాయి 2లో...

### మొదటి పేజీ తరువాయి

# మచ్చలేని స్వచ్ఛమైన నేత ఎమ్మెల్యే ఏలూరి



తన దగ్గర ఉన్న రిపోర్టులలో సమర్థవంతతను నిరూపించుకున్నాడని చంద్రబాబు పేర్కొన్నారు. క్లస్టర్ యూనిట్ బూతులు ర్యాంకింగ్లో పర్చూరు మూడో స్థానంలో నిలిచిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు. లీడర్షిప్ స్ట్రాంగ్ గా తయారుచేసి పర్చూరును కంచుకోటగా మార్చాడని కితాబ్ ఇచ్చారు.

సంపద సృష్టికే పీ 4

సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామన్నారు.ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు.

**వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమం**

బటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుకబడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.

**అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయి**

గత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసి పోయారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

**పేదల కళ్లలో ఆనందం చూస్తున్నా**

నేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను. 28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

**పేదలకు ఆర్థిక భరోసా**

కొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది. ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయేవారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగుల్తుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోనివారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ.14 కోట్లు చెల్లిస్తున్నాం. భర్త



చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్ల పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ-రూ.2,016, తమిళనాడు-రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం.

**ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్**

రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్లు రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది.

**అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు**

47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు. పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించాం. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతి కొరకు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా పరిగణించబడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం.

**మార్గదర్శులకు సీఎం అభినందన**

పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు. దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత



తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు.

**పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు**

పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు. అలాగే నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9 కోట్ల 10 లక్షల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్ కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు-ఇంకొల్లు-చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**పోలీస్ అయ్యి ప్రజల్ని రక్షించాలి**

కొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు. భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ఇష్టపడి చదువుకోవాలి**

మరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు. జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సీఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదవు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా పదవ తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సీఎం అడగ్గా...చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు. ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదవుకున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పై స్థాయికి రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## అంతరిక్షం నుంచి ఇండియా అద్భుతంగా కనిపించింది

తీరం వెంబడి ఉండే మత్స్యకారుల పడవలు తమకు సిగ్నల్ మాదిరి పని చేసేవని అన్నారు.

భారత్ కు వచ్చే అంశం గురించి సునీత మాట్లాడుతూ... తన తండ్రి పుట్టిన దేశానికి త్వరలోనే వెళ్లాలనుకుంటున్నానని చెప్పారు. ఇండియాలో ఉన్న బంధువులు, ప్రజలతో ముచ్చటించాలని... వారితో తన అనుభవాలను పంచుకోవాలని ఉందని అన్నారు. భారత్ ఒక గొప్ప ప్రజాస్వామ్య దేశమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో విజయాలు సాధిస్తున్న దేశాల సరసన నిలుస్తున్న దేశమని కితాబునిచ్చారు. తనలో భారత్ మూలాలు ఉండటం తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పారు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.

అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్దీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు.

ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.

ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు కొత్త సారథి?

ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. మరోవైపు, భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభమేమీకాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సి ఉండటంతో కమలనాథులు.. ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

## గుడ్ న్యూస్... భారీగా తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర

అయితే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదని ఆయిల్ కంపెనీలు తెలిపాయి.

తగ్గిన ధరలతో ఈరోజు నుంచి ఢిల్లీలో 19 కేజీల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 1,762గా ఉండనుంది. హైదరాబాద్ లో రూ. 1,985, చెన్నైలో రూ. 1,921, ముంబైలో రూ. 1,713గా ధర ఉండబోతోంది.

## ప్రవీణ్ మృతి పై విచారణ జరిపించాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)**





ప్రముఖ సువార్తికుడు పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరుతూ టౌన్ డినామినేషన్ చర్చస్ ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్డు బైపాస్ రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు నల్ల రిబ్బన్ ధరించి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో అన్ని చర్చిలకు సంబంధించి సంఘ కాపరులు, సంఘస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆల్ డినామినేషన్ చర్చెస్ అధ్యక్ష కార్యదర్శులు భగవాన్ దాస్, ఐజక్ ఇతర మత సంఘ పెద్దలు మాట్లాడుతూ సువార్తికుడు పగడాల ప్రవీణ్ పై అసాంఘిక శక్తులు కావాలనే అసత్య కథనాలు చేస్తున్నాయని, మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా పగడాల ప్రవీణ్ మృతిపై అసత్య కథనాలు ప్రసారం దురదృష్టకరమని అన్నారు శాంతియుతంగా ప్రార్థనలు చేసుకుంటూ సమాజం బాగుపడాలని కోరుకునే క్రైస్తవ లోకం పై ఈ విధమైన దాడులు చేయటం అన్యాయం అని అన్నారు. పగడాల ప్రవీణ్కు ఏ దుర అలవాట్లు లేవని కావాలనే ఆయనను బ్యాడ్గా చిత్రికరిస్తున్నారని అన్నారు. ఆయన మృతి ఒక మిస్టరీగా ఉందని అన్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత క్రైస్తవ లోకం పై దారుణమైన కుట్రలు జరుగుతున్నాయని వీటికి ముగింపు పలకాలని వారు కోరారు. వందలాది ఫేక్ వీడియోలు క్రైస్తవ లోకాన్ని తప్పుపడుతూ తమ మనో నిబ్బరాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని, వీటికన్నింటికీ దేవుడే సమాధానం చెబుతారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్రమైన విచారణ జరిపించి నిజమైన దోషులను సమాజం ముందు నిలబెట్టాలని కోరారు. వీరి నిరసన కార్యక్రమానికి సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులు మన్నం సతీష్,ఎం సురేష్, నరేంద్ర, పి విలియం కేరి,కే సామ్రాట్, సామ్యూల్ కృపాకర్, శాంసన్, నరేంద్ర,శేఖర్ బాబు, తదితర సంఘ కాపరులు పాల్గొన్నారు.

## ఈ శ్రమ కార్డుని చేయించుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)**



కార్మిక శాఖ అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు కార్మిక శాఖ అమరావతి పిలుపుమేరకు ఉదయం 12 గంటలకు సెక్రటేరియట్లో ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున కలిశారు. మన సమస్యల మీద స్కిల్ డెవలప్మెంట్స్ , ముఖ్యంగా ఈ శ్రమ కార్డు గురించి వేల కోట్ల రూపాయలు ఈ శ్రమ కార్డు ఎవరైతే చేయించుకున్నారో వారికి అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను కేటాయించి ఉన్నది అని గంధం చంద్రుడు చెప్పడం జరిగింది. మెకానిక్ సోదరులు ఈ శ్రమ కార్డుని చేయించుకోవాలని చెప్పి ఆంధ్రప్రదేశ్ టు వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మీ అందరికీ తెలియపరుస్తున్నామన్నారు. మెకానిక్ల కోసం వెల్ఫేర్ బోర్డు కావాలని చెప్పి లోగడ మేము రాజకీయ నాయకులకు వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ వినతి పత్రాలు అన్ని సెక్రెటరియేట్లో ఉన్న అదనపు కార్యదర్శి గంధం చంద్రుడు దగ్గరికి చేరాయి. గంధం చంద్రుడు మా సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మెకానికులకు వెల్ఫేర్ బోర్డు. వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రతి ఒక్క మెకానిక్కి ప్రమాద బీమా వైద్య సహాయం. మెకానికుల సాధారణ మరణంలో వారి కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకోవాలని చెప్పామన్నారు. బి ఎస్ సిక్స్ బి ఎస్ సెవెన్ టెక్నాలజీ గురించి మెకానికులకు ప్రభుత్వం ద్వారా నూతన టెక్నాలజీని నేర్పించాలన్నారు. కార్మిక శాఖ ద్వారా గుర్తింపు పొందిన మెకానికులక ఆధునిక పనిముట్లు, స్పేర్ పార్ట్స్ కొనుగోలు చేయుటకు షూరిటీ, వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన పేద మెకానిక్లకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని చెప్పి, ప్రతి ఒక్క జిల్లాలో భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని చెప్పి కోరామన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వము మెకానిక్ సోదరులకు ఏ విధమైన సహకారములు అందజేయలేదని తెలియజేసినాము. మా సమస్యలు అన్ని విని మీకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు గురించి వీటికి సంబంధించిన మంత్రికి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పి చెప్పడం జరిగింది. గంధం చంద్రుడు చాలా చక్కగా స్పందించడం జరిగింది. వారికి అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందించడం జరిగింది. తొలుత ఈ సందర్భంగా గంధం చంద్రుడుకి పూల బొకే అందించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీస్ తాడేపల్లి నుంచి అనిల్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆసిఫ్ అలీ, స్టేట్ ప్రెసిడెంట్ దాయనేని ధర్మ, స్టేట్ అసోసియేషన్ ట్రెజరర్ షేక్ జుబేర్, మంగళగిరి లోకల్ అసోసియేషన్ నుంచి జిల్లా జాయింట్ సెక్రెటరీ నాగరాజు, మంగళగిరి టౌన్ జా. సెక్రెటరీ అజయ్ పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 02.04.24
బుధవారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

ప్రకాశం

### హాజరుకానున్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధి అనంత్ అంబానీ

# నేడు రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 1)**
పీసీపల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధి అనంత్ అంబానీ, తదితరులు వస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణలతో కలిసి సభా వేదిక వద్ద జిల్లా అధికారులతో తరువాయి 4లో...






# నేడు రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ








సమావేశమై మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి శాఖ మంత్రి విచ్చేయుచున్న నేపథ్యంలో సదరు కార్యక్రమానికి సంబంధించి కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటిస్తూ అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు ఏర్పాట్లు, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి వస్తున్న వివిఐపిలకు, విఐపి లకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి హెలిప్యాడ్, బ్యారికేడింగ్, పార్కింగ్, సభా వేదిక, సీటింగ్ ఏర్పాట్లు తదితర ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కనిగిరి ఆర్డీఓ కేవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించాలి

## అధికారులను ఆదేశించిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)

నెల్లూరు జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ (ఆకస్మిక తనిఖీలు) ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్త శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. కమిటీ సభ్యులు, ఎన్‌జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 50 డెకాయ్ ఆపరేషన్లు చేపట్టామని, స్కానింగ్ కేంద్రాలు, వైద్యశాలల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నట్లు డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సుజాత కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్యూన్మెజేషన్ అధికారి ఉమామహేశ్వరి, మహిళా పోలీసుస్టేషన్ డిఎస్‌పి రామారావు, డెమో కనకరత్నం, ఎన్‌జివో కవితారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఒకటో తేదీనే కూటమి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)

రెండు రోజులు సెలవు అయినా, వాలంటీర్లు లేకపోయినా ప్రతి నెలా ఒకటో తేదీనే కూటమి ప్రభుత్వం పెన్షన్లు ఇంటి వద్దనే అందిస్తుందని కూటమి ప్రభుత్వ నాయకులు అన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గుర్రాల మడుగు సంఘం,16వ డివిజన్,నెల్లూరు సిటీలో కిషోర్ గునుకుల,విజయలక్ష్మి గుర్రాల మడుగు సంగం 16 డివిజన్ నెల్లూరు సిటీ నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. ఇంట్లో నుంచి చెత్తని వీధిలో వేయడం మానుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. అక్కడ కొన్ని వీధుల్లో లైట్లు లేకపోవడం కొన్ని లైట్లు వెలగకపోవడం గుర్తించి అధికారులకు ఫోన్ చేసి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ గుర్రాల మడుగు సంఘం వెనుక ఉన్న కాలవ పూడిక తీయించిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ఇంట్లో చెత్త కాలువలో వేసి మూసుకు పోవడం వల్ల పారుదల ఆగిపోయి దుర్గంధం వెద జల్లుతూ రోగాలకు నెలవుగా మారిందన్నారు. నెల్లూరు సిటీని మోడల్ సిటీగా చేయాలనుకుంటున్న మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి సహకరించి ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలన్నారు.

మున్సిపల్ కమిషనర్ దృష్టికి కాలువ విషయం తీసుకు వచ్చి సకాలంలో క్లీన్ చేయించి కాలువ నిర్మాణానికి చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తామన్నారు. గత రెండు రోజులుగా బ్యాంకులు సెలవు దినాలు అయినప్పటికీ కూటమి ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ విషయంలో ఏ మాత్రం అజాగ్రత్త వహించకుండా ఒకటో తేదీకి అందరికీ చేరవేసిందన్నారు. రాష్ట్రం రాజధాని నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, నెల్లూరు సిటీ నుంచి కావడం మన అదృష్టం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి సతీమణి విజయలక్ష్మి,16 డివిజన్ నాయకులు నరహరి, వెంకట రమణ, యాసీన్,హేమచంద్ర, యాదవ్, లక్ష్మీకుమారి, శాంభవి, 16వ డివిజన్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలి




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు జీవోల రూపంలో ఇవ్వాలని ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 అమలు చేసి 21 వేలు జీతం ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారానికై. పొదిలి నగర పంచాయతీ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీ కమిటీ కార్యదర్శి బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని,ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడుతుందని, పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేదని, జీత భత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదని,ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెట్టేవారని,జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని, కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా ప్రైవేట్ ఏజెన్సీ నిర్వాహకుల దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారని, ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగిందని, గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి, దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని,కానీ ఫిబ్రవరి ఆరో తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశం అందుకు భరోసా ఇవ్వకపోగా ఆప్కాస్ సంస్థను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతుందనే ప్రచారం జరగటం తీవ్ర విచారకరమని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి -సమాన వేతనం,శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుద్ధ్య విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని అలా కాకుండా కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరమైతే రాష్ట్రవ్యాప్త సమ్మెను కూడా నిర్వహించేందుకు వెనుకాడబోమని మాట్లాడటం జరిగింది. అదేవిధంగా స్థానిక సంస్థపై మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న ఆరు నెలలు హెల్త్ అలవెన్స్ 36000 ఇవ్వాలని మరియు సంక్రాంతి కానుక 1000 రూపాయలు ఇవ్వాలని జీవో నెంబర్ 39 ప్రకారం సంవత్సరానికి 15 వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దార్ల సుబ్బయ్య, కార్యదర్శి బి కోటేశ్వరరావు, ట్రెజరీ గాలి ముట్టి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు కెవి నరసింహం, కుమార్, కళ్యాణ్, రాజయ్య, కోటేశ్వరమ్మ, నాగేంద్రం, రామయ్య, జార్జి, బ్రహ్మయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ అంజమ్మ, హాజరత్ అమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పీ4తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు**
**రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా 1వ తేదీ పింఛన్లు ఇస్తున్నాం**
**ఏప్రిల్ నెల సంస్కరణ వాదుల మాసం**
**అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, పూలే, చంద్రబాబు వంటి సామాజికవేత్తలంతా ఈ నెలలోనే పుట్టారు**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 1)

పేదరికం లేని సమాజమే తమ ప్రభుత్వ ధ్యేయమని, పీ4 మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, పైడిపాడులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా 1వ తేదీ ఉదయాన్నే పేదల తలుపు తట్టి పింఛన్లు ఇస్తున్నాం. రూ.2,722 కోట్లతో ప్రతి నెలా 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నాం. రూ.1,000 పింఛన్ పెంచడానికి జగన్ కి ఐదేళ్లు పట్టింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ రూ.4 వేలకు పెంచాం. వికలాంగులకు రూ.1,500 ఉన్న పింఛన్‌ని రూ.3 వేలకు పెంచింది తెలుగుదేశమే, ఆ రూ.3 వేలను మళ్లీ రూ.6 వేలకు పెంచింది చంద్రబాబు నాయుడేనన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రూ.9 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్ళిపోయింది. చంద్రబాబు నాయుడు తన పాలనా దక్షతతో ఓ వైపు జగన్ చేసిన అప్పులు తీరుస్తూ మరో వైపు సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. పేదరికం లేని సమాజమే మా ప్రభుత్వ ధ్యేయమన్నారు. పీ4 మార్గదర్శి, బంగారు కుటుంబం కాన్సెప్ట్‌తో రాష్ట్రంలో పేదరికాన్ని రూపు మాపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 శాతం ఉన్న పేదలను అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఏప్రిల్ నెల సంస్కరణ వాదుల మాసం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, చంద్రబాబు నాయుడు వంటి సామాజికవేత్తలంతా ఈ నెలలోనే పుట్టారని వారి సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మంత్రి స్వామి పిలుపునిచ్చారు.







# వేసవి తీవ్రత దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టాలి

## అధికారులను ఆదేశించిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)

వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నిశాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఎండతీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు, వడగాల్పులపై ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం ఇస్తూ గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఆసుపత్రుల్లో, 108 వాహనాల్లో ఐస్‌ప్యాక్స్, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో వుంచుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు లేకుండా తాగునీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని డ్వామా అధికారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాలు, బస్సుల్లో వాటర్ క్యాన్లు ఏర్పాటుచేయాలని ఆర్ఎంకు సూచించారు. గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాల ద్వారా సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చేతిపంపులు సక్రమంగా పనిచేసేలా చూడాలని, ఎక్కడ్కెనా పనిచేయకుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ పనులకు వెళుతున్న కూలీలకు గ్రామవ్యవసాయ సహాయకుల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారికి సూచించారు. కరెంటు కోతలు, షార్ట్‌సర్క్యూట్ లేకుండా విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మేతకు వెళుతున్న పశువులకు తాగునీటి దప్పిక తీర్చేందుకు నీటివసతి అందుబాటులో వున్న ప్రదేశాలను ఎంపిక చేసిన నీటితొట్టెలు ఏర్పాటు చేయాలని పశు సంవర్ధకశాఖ జేడీకి సూచించారు. వేసవి ఉష్ణోగ్రతలు, వడగాల్పుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పత్రికలు, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సమాచారశాఖ డిడిని ఆదేశించారు. అన్నిశాఖల అధికారులు కూడా ఆయా శాఖల పరిధిలో కనీసం పది చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఫొటోగ్రఫీలు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతరం వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖ జేడీలు సత్యవాణి, రమేష్‌నాయక్, ఆర్‌టిసి ఆర్ఎం మురళీబాబు, విద్యుత్‌శాఖ ఈఈ ఎం శ్రీధర్, డ్వామా ఎపివో కనకదుర్గాభవాని, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో ఖాదర్‌వల్లి, ఐడిఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ స్వర్ణ గీత ప్రమాణస్వీకారం










(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ స్వర్ణ గీత మంగళవారం విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం డాక్టర్ స్వర్ణ గీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు దంపతులకు పలువురు టీడీపీ నేతలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, కాటూరి హరిప్రసాద్, చాగంటి వెంకట్రావు, కంచర్ల శ్రీనివాసరావు, పొల్లా నరసింహారావు, సురేష్‌బాబు, ఖాశీం, దత్తులూరి వెంకట్రావు, చాగంటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ - బ్రౌన్ ఫీల్డ్ జాతీయ రహదారులు, ప్రాజెక్టులపై ఎంపీ మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్లలో గ్రీన్ ఫీల్డ్ , బ్రౌన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణాలు, క్రొత్త ప్రతిపాదనలు, కేటాయించిన - వాడిన నిధులు, నిర్మాణ నిర్ణీత వ్యవది గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి, నితిన్ జైరాం గడ్కరి సమాధానమిస్తూ దేశంలో గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణాలను కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ చేపట్టుతుందని, నగర శివార్లలో నిర్మాణాలు లేని భూములలో తక్కువ ఖర్చుతో త్వరితంగా క్రొత్త ప్రాంతాలను అభివృద్ధి పరచుటకు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులుగాను, ఉన్న జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి పరచుటకు బ్రౌన్ ఫీల్డ్ జాతీయ రహదారులుగాను నిర్మిస్తారని, వీటిని 2-3 సంవత్సరాల వ్యవధిలో పూర్తిచేస్తారని తెలిపారు. దేశం మొత్తంలో 1,296 ప్రాజెక్టులను 30,959 కిలో మీటర్ల మేర రూ.8,07,951 కోట్ల వ్యయంతో జాతీయ రహదారులు నిర్మాణంలో వుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 95 ప్రాజెక్టులను 2,376 కిలో మీటర్ల మేర రూ.55,546 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019-20 నుండి 2023-24 వరకు రోడ్ల అభిబృద్ధి, నిర్వహణకు విడుదల చేసిన మొత్తం రూ.35,186 కోట్లు మొత్తం ఖర్చు చేయబడిందని కేంద్ర మంత్రి తెలిపారు.

## పీ 4 విధానంతో కడుపేదలందరి అభివృద్ధి

### పేదరిక, ఆర్థిక అసమానతల నివారణే సీఎం చంద్రబాబు లక్ష్యం
### వరసగా 3 నెలలు పింఛను తీసుకోకపోయినా ఒకేసారి ఇస్తాం
### వినుకొండలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 1)

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆశయాల్లో ఒకటైన పేదరికం, ఆర్థిక అసమానతల నివారణే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అదే లక్ష్యంతో ఉగాది రోజున ఆయన ప్రారంభించిన పీ-4 విధానంతో రాష్ట్రంలోని కడుపేదలు అందరి అభివృద్ధి స్వప్నం సాకారం కాబోతోందన్నారు. రానున్న పదేళ్లలో అది నెరవేరుతుందని, ఆ దిశగా తనవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. వినుకొండ 28వ వార్డు పరిధిలోని ఓబయ్య కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనే యులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ప్రయోజనా లు దృష్టిలో ఉంచుకొని ఎవరైనా పలు కారణాలతో వరుసగా 3నెలలు పింఛన్ తీసుకోక పోయినా వాటిని ఒకేసారి అందిస్తున్నామని చెప్పారు. ప్రతి నెల 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 65 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ. 4,000, విభిన్న ప్రతిభావంతులకు రూ. 6,000 పింఛన్ అందిస్తూ పోషకాహారం, మెరుగైన జీవనం కోసం కృషి చేస్తున్నామన్నారు. కుటుంబంలో పింఛను వచ్చే ఒక్కరు చనిపోతే తర్వాత అర్హులైన వారికి కొత్త పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో 10% ధనవంతులు, 20% కడు నిరుపేదలకు సాయం చేసేలా ఉగాది రోజున చంద్రబాబు పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ధనవంతుల సాయంతో పేదలను పైకి తీసుకొచ్చే ఈ పథకం ద్వారా పేదరికం లేని సమాజం, ఆకలి బాధలు లేని రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నది లక్ష్యమన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చి, తలసరి ఆదాయం రూ. 54 లక్షల కు చేర్చే ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యంలో భాగంగా వినుకొండలో లెదర్ పార్క్ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేస్తే వ్యక్తిగతంగా తాను కూడా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నా అని.. ఆ విషయమై సీఎం చంద్రబాబు, లోకేష్‌లను కలిసి విజ్ఞప్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ విజయవంతం చేయాలి

### టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 1)

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్రవిద్యాశాఖ మంత్రి, యువగళం విజయసారధి నారాలోకేష్ సహకారం, ప్రత్యేక కృషితో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దిగ్గజ పారిశ్రామిక సంస్థ రిలయన్స్ సంస్థ కనిగిరి నియోజకవర్గ పరిధిలో పీసీపల్లి మండలం దివాకరపురం గ్రామంలో నిర్మించనున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమానికి మండల టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్‌కూటమి శ్రేణులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక దిగ్గజ సంస్థ రిలయన్స్ కంపెనీ అధినేత అనంత్ అంబానీ, మంత్రి లోకేష్, మంత్రులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని బుధవారం ఉదయం 9గంటల లోపు భూమి పూజ చేయనున్న దివాకరపురం గ్రామానికి నాయకులు, కార్యకర్తలు చేరుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు అందుకు నిదర్శనం బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం అని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ, మంత్రులు హాజరవుతున్న బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజకు కనిగిరి ప్రజానీకం భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి లోకేష్, అనంత్ అంబానీలకు కృతజ్ఞతలు తెలపాలని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## డాక్టర్ కూనపూడి నరసింహారావు సేవలు చిరస్మరణీయం



**మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి**
**బ్రాహ్మణ సంక్షేమానికి నరసింహారావు సేవలు మరువలేనివి**
**మున్సిపల్ ఛైర్మన్ గఫార్**
**కనిగిరి ప్రజలు మరువలేని వ్యక్తి**
**మాజీ సర్పంచ్ వివి మనోహరావు**
**ఘనంగా నరసింహారావు వర్ధంతి**

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 1)

డాక్టర్ కూనపూడి నరసింహారావు సేవలు చిరస్మరణీయమని మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పోతు కొండారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లో డాక్టర్ కూనపులి నరసింహారావు డాక్టర్ గా కనిగిరి ప్రాంత ప్రజలకు వైద్య వైద్య సేవ చేశారని కొండారెడ్డి అన్నారు. కనిగిరి ప్రాంత బ్రాహ్మణ ఐక్యతకు డాక్టర్ నరసింహారావు ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువచేసే స్థలాన్ని బ్రాహ్మణ కళ్యాణ మండపం కోసం బ్రాహ్మణ సంఘం నాయకులు అడగగానే బ్రాహ్మణ సంఘానికి స్థలాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ నరసింహారావు అని కొండారెడ్డి అన్నారు. బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి ఆర్థిక సహకారం అందించారని కొండారెడ్డి తెలిపారు. తనతో పాటు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తిరుపతి నాయుడు సైతం బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి సహకారం అందించారని పోతు కొండారెడ్డి తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం డాక్టర్ నరసింహారావు కుమారుడు సాంబశివరావు చొరవ ఎంతగానో ఉందని ఆయన అన్నారు. కనిగిరి పేదల డాక్టర్ గా స్వర్గీయ నరసింహారావు చిరస్మరణీయుడని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. డాక్టర్ నరసింహారావు సేవలను బ్రాహ్మణులు ఎప్పుడు మర్చిపోకూడదని గఫార్ అన్నారు. డాక్టర్ నరసింహారావు మరణించిన ప్రజల్లో హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని కనిగిరి మాజీ సర్పంచ్ వివి మనోహర్ రావు అన్నారు. నరసింహారావు బ్రాహ్మణ హృదయాల్లో చెరగని ముద్ర అని కనిగిరి బ్రాహ్మణ మహాసభ మాజీ అధ్యక్షుడు ధూళిపాళ్ల వీరభద్రయ్య అన్నారు. బ్రాహ్మణ కళ్యాణ మండపం కోసం వారి కుటుంబం కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తిని కనిగిరి బ్రాహ్మణులకు విరాళంగా ప్రకటించారని భద్రయ్య అన్నారు. వ్యక్తులు పుడుతుంటారు చనిపోతుంటారు కానీ వారి చేసే పనులే ఎప్పుడు చిరకాలంగా ప్రజల్లో నిలిచి ఉంటాయని అతను డాక్టర్ నరసింహారావు అని వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు. డాక్టర్ నరసింహారావు చనిపోయిన ఆయన ఆశ్రయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకుని వెళ్లాలని మల్లికార్జున రావు కోరారు. బ్రాహ్మణులకే కాకుండా అన్ని వర్గాల ప్రజల హృదయాలలో నరసింహారావు నించి ఉంటారని మల్లికార్జున రావు అన్నారు. డాక్టర్ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంఘ రాజు సాయి మనోజ్, ప్రముఖ వ్యాపారవేత అద్దంకి రంగబాబు, పైడిమరి శ్రీనివాసులు, బ్రాహ్మణ కళ్యాణమండపం నిర్వహణ కమిటీ సభ్యులు, లోకా రమేష్, ఎస్ వి ఎల్ నారాయణ, చీమలమర్రి సాంబ శివ ప్రసాదరావు, శాస్త్రి, పావని మురళి, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగంపల్లి రాంప్రసాద్, వెలుగొండ బ్రాహ్మణ సత్రం నాయకులు చక్కిలం మురళీకృష్ణ, సాదు చలపతిరావు, కనిగిరి పోస్ట్మాస్టర్ డివి రమణమూర్తి, బీసీ సంఘం నాయకులు పగ్గాల వెంకటేశ్వర్లు, దళిత హక్కుల వేదిక నాయకులు గోన దానయ్య, ప్రజా హక్కుల వేదిక నాయకుడు బత్తుల సునీల్, వికలాంగుల హక్కుల వేదిక నాయకులు శ్రీరామలక్ష్మి, శ్రీనివాసులు రెడ్డి,వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో నాటు బాంబు కలకలం

### పేలకపోవడంతో తప్పిన ప్రమాదం
### కుక్క కొరికి అక్కడికక్కడే మృతి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 1)

మార్కాపురంలో నాటు బాంబు కలకలం రేపింది. ఏకలవ్య కాలనీలో గంజాయి మత్తులో యువకుల మధ్య ఘర్షణ వాటిల్లింది. ఈ క్రమంలో మార్కాపురం మండలం రాయవరం గ్రామంలో శంకర్ అనే వ్యక్తి మరో వ్యక్తి పై నాటు బాంబుతో దాడికి దిగాడు. బాంబు పేలక పోవడంతో ప్రమాదం తప్పింది. అయితే రోడ్డు పై కిందపడిన నాటు బాంబుని ఓ కుక్క కొరికి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బందోబస్తు విధుల పై ఎస్పీ దామోదర్ దిశానిర్దేశం

## రాష్ట్ర మంత్రి రానున్న నేపథ్యంలో బందోబస్తు నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ



**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఏప్రిల్ 1)**
పీసీపల్లి మండలం దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో సభా వేదిక వద్ద బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసింత వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని, హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముందుగా పిసిపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సందర్శించి, స్టేషన్ స్థితిగతులు, స్టేషన్ ఆవరణాన్ని, గదులను, మహిళా సహాయక కేంద్రం, పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్ఐ కోటయ్య, కనిగిరి ఎస్ఐ శ్రీరామ్, సిబ్బంది ఉన్నారు.







## పశువుల దాహార్తిని తీర్చే నీటి తొట్లకి భూమి పూజ



**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఏప్రిల్ 1)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు నూతన నీటి తొట్లని ఏర్పాటు చేయడానికి కవలకుంట్ల గ్రామపంచాయతీలో భూమి పూజ చేశారు. మండలం మొత్తం మీద 59 నీటి తొట్లు మంజూరు కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించినట్లు తెలియజేశారు. ఈ నీటి తొట్లు మంజూరైన వెంటనే ఏప్రిల్ 10వ తేదీ లోపల పూర్తి చేసి పశువులకి నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి కవలకుంట్ల సర్పంచ్ ఆవుల లక్ష్మీదేవి భూమి పూజ చేసి పనుకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ , ఉపాధి హామీ ఎపిఓ మోషే టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, కవలకుంట్ల ఫీల్డ్ అసిస్టెంట్ నారు బాలసాసర్‌రెడ్డి, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవాలు ఇబ్బంది పడుకూడదనే పెద్ద ఎత్తున నీటి తొట్టెలు ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఏప్రిల్ 1)**
మందు వేసవికాలం దృష్ట్యా ఎక్కడా కూడా మూగజీవాలు ఇబ్బంది పడకూడదని పెద్దఎత్తున నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ అన్నారు. మంగళవారం మండలంలోని గొట్లగట్టు గ్రామంలో నీటి తొట్టెలను ఏర్పాటు



చేసేందుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పెరికె సుఖదేవ్ మాట్లాడుతూ గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెల సంపదల పరిరక్షణ కోసం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో పశువులకు తాగునీరు, గడ్డి కొరత లేకుండా చూసేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అవసరమైన చోట్ల ఈ తొట్టెలను నిర్మిస్తున్నామని, ఒక్కో తొట్టిని రూ.33,200తో సిమెంట్‌తో పక్కాగా నిర్మిస్తున్నామని తెలిపారు. బోరు మోటర్ ద్వారా తొట్టెలు ఎప్పటికప్పుడు నీటితో నింపుతామన్నారు. ఒక్కో తొట్టికి 5,200 లీటర్ల నీరు అవసరమని, రక్షిత నీటి సరఫరా కోసం చర్యలు చేపడుతున్నామన్నారు. వీటి ద్వారా అడవులు, పొలాల నుంచి తిరిగి వచ్చే పశువులకు నీటి ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల సుబ్బయ్య చౌదరి, ఈఓపిఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మనాయుడు, టెక్నికల్ అసిస్టెంట్ హరీష్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)**
బొంత సరోజినమ్మ వైఆఫ్ బొంత వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా వారి కుమార్తి బొంత అరుణ కుమార్తె ముంగుమూరు ఆధారణ కేంద్రంలో, హైవే మీద ఉన్న పేదలకు అనాధలకు భోజనం పంచారు. బీఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మాట్లాడుతూ సరోజనిమ్మ వెంకటేశ్వర్లు ఆత్మశాంతి కలగాలని ఆ దేవుదుని కోరుకుంటు బొంత అరుణ కుమార్ణిను వారి కుటుంబ సభ్యులకు దేవుడు చల్లంగా చూడాలని, రాబోయే రోజుల్లో కుడా బొంత వారి కుటుంబ సభ్యులు చాలా సేవ కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధరవు పేట వార్డు సభ్యులు బొంత సుధీర్‌కి, పసుపులేటి రాజులూ ధన్యవాదాలు తెలిపారు.

# మూగజీవాల దాహం తీర్చేందుకు పెద్దఎత్తున నీటితొట్టెలు

## ఉపాధి పనుల కింద నాగులవరంలో నీటితొట్టెల పనులు ప్రారంభించిన ప్రభుత్వచీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు




**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 1)**
మందు వేసవికాలం దృష్ట్యా ఎక్కడా కూడా మూగజీవాలు ఇబ్బంది పడకూడదని పెద్దఎత్తున నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెల సంపదల పరిరక్షణ కోసం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినుకొండ మండలం నాగులవరంలో ఉపాధి హామీ పథకం కింద మూగజీవాల కోసం నీటితొట్టెల నిర్మాణ పనుల్ని మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువులకు తాగునీరు, గడ్డి కొరత లేకుండా చూసేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అవసరమైన చోట్ల ఈ తొట్టెలను నిర్మిస్తున్నామని, ఒక్కో తొట్టిని రూ.33,200తో సిమెంట్‌తో పక్కాగా నిర్మిస్తున్నామని తెలిపారు. బోరు మోటర్ ద్వారా తొట్టెలు ఎప్పటికప్పుడు నీటితో నింపుతామమన్నారు. ఒక్కో తొట్టికి 5,200 లీటర్ల నీరు అవసరమని, రక్షిత నీటి సరఫరా కోసం చర్యలు చేపడుతున్నామన్నా రు. వీటిద్వారా అడవులు, పొలాల నుంచి తిరిగి వచ్చే పశువులకు ఇబ్బందులు తప్పుతాయన్నారు. పల్నాడు జిల్లాలో 317 నీటి తొట్టెలు రూ.1.05 కోట్లతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేశామని, వినుకొండ నియోజకవర్గంలో 55 తొట్టెలకు రూ.18.26 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇటీవలే 12,138 నీటి తొట్టెలు మంజూరు చేసిందని, 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న 9,044 తొట్టెలకు ఇవి అదనంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, చిరంజీవి, బ్రహ్మం, వీరగంధం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి పెద్ద చెరువు, నాగుల చెరువులను తక్షణమే సాగర్ నీటితో నింపండి

## సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఏప్రిల్ 1)**
కనిగిరి పెద్ద చెరువు, నాగుల చెరువులను తక్షణం సాగర్ నీటితో నింపేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరుతున్నారు. కనిగిరిలో జీవనం ఆనందం ఆహ్లాదం కలిగించే స్థితి నుండి, క్రూరమైన కఠినమైన శిక్షగా భావించే స్థితి, నేడు ప్రజలకు దాపురించింది. కనిగిరి పట్టణం నీరు కోసం బినోరు తెరిచే స్థితికి కారకులు" ఇప్పటిదాకా పాలన వెలగబెట్టిన పార్టీలు, ప్రజాప్రతినిధులు తప్ప మరొకరు కాదన్నారు. ఒక లక్ష్యం, ఒక ప్రణాళిక అంటూ లేని గాడిదప్పిన పాలన యొక్క ఫలితాన్ని నేడు కనిగిరి ప్రజలు అనుభవిస్తున్నారన్నారు. రెండు చెరువుల నందలి ఆక్రమణలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి, పూర్తి ఫెన్సింగ్ వేసి ఇద్దరు కాపలాదారులను పెట్టి సాగర్ నీరు నింపితే, ప్రజలకు పూర్తిస్థాయిలో నీరు అందుబాటులో ఉండేది కదా. భూగర్భ జలాలు పెరగడం వలన బోర్లు అన్నీ రీచార్జి అవుతాయి కదా. వాతావరణంలో మార్పుల వలన ఎండల తీవ్రత వలన శరవేగంతో బోర్లు ఎండిపోతున్నాయి. ఒక్కొక్కరు 300 అడుగుల నుండి వెయ్యి అడుగులు లోతు బోర్లు వేసిన నీరు పడటం లేదు. ఇందుకోసం లక్షల రూపాయలను ప్రజలు ఖర్చు చేసిన ప్రయోజనం దక్కడం లేదు. నీటి కోసం, ట్యాంకర్ల కోసం ఎదురుచూసే ఈ దిక్కుమాలిన స్థితికి ప్రజలను నెట్టి, పట్టణ అభివృద్ధి గురించి గావు కేకలు పెడుతున్నారు. మన పాలకులు, మన ప్రజా ప్రతినిధులు తూర్పు ప్రకాశంలోని చెరువులన్నిటిని సాగర్ నీటితో నింపగలిగినప్పుడు, నిరంతరం కరువు గురవుతున్న పశ్చిమ ప్రకాశంలోని చెరువులను, ప్రత్యేకించి కనిగిరిలో ముందు చూపుతో పెద్దలు ఏర్పాటు చేసిన రెండు చెరువులను సాగర్ నీటితో ఎందుకు నింపరు. ఆ దిశగా ఎందుకు ఆలోచించరు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం కాకుండా, ప్రజల ప్రయోజనాలే పరమావదిగా కార్యాచరణ ఉండాలని, అందుకు గాను తక్షణం కనిగిరి పెద్ద చెరువు, నాగుల చెరువులను సాగర్ నీటితో నింపేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు అందరూ ఆ దిశగా ఆలోచన చేయాలని, కార్యాచరణకు పూనుకోవాలని పివి శేషయ్య కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 1)**
మండలంలోని గ్రామాలలో మంగళవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అధ్యక్షతన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డి వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పొన్నలూరు మండలం మొదటి రోజు పెన్షన్ లబ్ధిదారులకు 90% పంపిణీ చేయడం జరిగిందని, సచివాలయం సిబ్బంది పింఛన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి గౌరవప్రదమంగా పంపిణీ చేశారని,ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం పంపిన సందేహం వినిపిస్తున్నారని చెప్పటం జరిగింది. అనంతరం మండల టిడిపి నాయకుడు కర్ణ కోటిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే మరసటి నెలలో ఆ పింఛన్ భార్యకు అందేలా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పై రెడ్డి పాలెం గ్రామంలో కదిరి కొండారెడ్డి ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. అనంతరం అతనికి రావలసిన పెన్షన్ అతని భార్య కదిరి రాజమ్మకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు, జే రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు ఎం నారాయణ, రవణమ్మ, డబ్ల్యూఇ ఏ బ్రహ్మేశ్వరరావు, డిఏ శ్రీలేఖ, మహిళా పోలీస్ కే శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 1)**
ఈ నెల 3వ తేదీన యర్రగొండపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ ప్రారంభమవుతుందని ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ బి సహాధిత్ వెంకట్ త్రివినాగ్‌ను ప్రత్యేఖంగా ఆహ్వానించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు.

# అక్రమ అరెస్టులకు వైసీపీ నేతలు, కార్యకర్తలు భయపడరు

## ఘాటుగా హెచ్చరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)

అక్రమ అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరు భయపడరని ఘాటుగా హెచ్చరించారు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అధికార పార్టీ తీరును చూసి ఈరోజు ప్రజలు అసహ్యాంచుకుంటునారని అన్నారు. నిన్నటి రోజున కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులు అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బలవంతపు వాంగ్మూలంతో కాకాణిపై అక్రమ కేసు కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలకు పరాకాష్ట అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గత శనివారం వరకు నెల్లూరులోనే కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అయినా నోటీసులు ఇవ్వడానికి రాని పోలీసులు, పండగ రోజున హైదరాబాద్‌లో కుటుంబంతో ఉన్నప్పుడు హడావుడి చేశారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు. మాజీ మంత్రి టార్గెట్‌గా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక కుట్రలు పన్నుతున్నారన్నారు. ప్రశ్నిస్తున్న వైయస్సార్సీపీని బెదిరించాలనుకోవడం అవివేకంగా పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ కుట్ర రాజకీయాలకు పరాకాష్టగా తప్పుడు వాంగ్మూలంతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమంగా కేసు నమోదు చేశారని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి అన్నారు. ఉగాది పండగ కోసం తన కుటుంబంతో కలిసి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లినప్పుడు, కావాలనే ఆయన ఇంటికి నోటీసు అంటించి మర్నాడే విచారణకు రమ్మనడం అత్యంత హేయమని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు.




**నెల్లూరులో ఎప్పుడూ చూడని వికృత రాజకీయం:**

నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పుడూ చూడని విధంగా సీనియర్ నాయకుల మీద అక్రమ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ఈ వికృత రాజకీయాలు చూసి అన్ని వర్గాల వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కాలని కూటమి ప్రభుత్వం ఈ వికృత రాజకీయాలకు పాల్పడుతోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టి మళ్లించాలని ప్రయత్నం చేస్తోంది. కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, వారి ప్రజా వ్యతిరేక పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతుంటే ఓర్చుకోలేక మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని టార్గెట్‌గా చేసుకుని ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబం దశాబ్దాలుగా నెల్లూరు రాజకీయాల్లో ఉంటోంది. అలాంటి వ్యక్తిని కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టాలని చూస్తోంది. పొదలకూరు మండలంలో క్వార్ట్జ్ మైనింగ్‌లో మాజీ మంత్రి కాకాణిని ఎలాగైనా ఇరికించి జైల్లో నిర్బంధించాలనే కుట్రతో మూడు నెలలుగా ప్రభుత్వం నానా అవస్థలు పడుతోంది. వారం క్రితం ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు, అతన్ని బెదిరించి తప్పుడు వాంగ్మూలం తీసుకున్నారు. దాని ఆధారంగా కాకాణిపై కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పైగా ఆయనకు బెయిల్ రాకుండా ఉండేందుకు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీని పై కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో, ఆయన వేసిన క్వాష్ పిటిషన్ మీద విచారణ ఉన్న నేపథ్యంలో ఎక్కడ క్వాష్ అవుతుందోననే భయంతో ఆయనపై ఈరోజు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. ఇంకోపక్క గోవర్ధన్‌రెడ్డి రోజూ పార్టీ ఆఫీసుకే వసున్నా, పరారైపోయారని మీడియాలో ప్రచారం చేయిస్తున్నారు. ఏరోజుకా రోజు ఈరోజే అరెస్ట్ చేస్తారని కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.

**దురుద్దేశంతోనే నోటీసుల ప్రహసనం**

ఉగాది పండుగను కుటుంబంతో కలిసి జరుపుకునేందుకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ వెళ్లిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, కావాలనే పండగ రోజు, ఆదివారం సాయంత్రం 6.30 గం. సమయంలో నెల్లూరులో ఆయన ఇంటికి వెళ్లారు. నోటీస్ ఇచ్చే నెపంతో తాళాలు పగలగొట్టి, ఇంటి గోడలు దూకే ప్రయత్నం చేశారు. చివరికి ఇంటి గోడలకు నోటీస్ అంటించి, మర్నాడు (సోమవారం) ఉదయం విచారణకు హాజరు కావాలని అందులో నిర్దేశించారు. నిజానికి శనివారం వరకు ఆయన ఇక్కడే ఉన్నా నోటీసులు ఇచ్చేందుకు పోలీసులకు తీరిక లేదు. కావాలని పండగ రోజు ఆయన్ను ఇబ్బంది పెట్టాలనే కుట్రతోనే హడావుడి చేసి వెళ్లారు. కాకాణి పారి పోయాడని ప్రచారం చేసుకుంటున్న కూటమి నాయకుల నోళ్లు మూయించడానికి ఆయన హైదరాబాద్‌లో కుటుంబంతో కలిసి పండగ చేసుకుంటున్న ఫొటోలను 7.30 గంటలకు అన్ని మాధ్యమాలకు విడుదల చేశారు. దీంతో హైదరాబాద్ వెళ్లిన పోలీసులతో బుధవారం తనకి వేర్వేరు పనులున్నాయని, గురువారం వస్తానని చెప్పినా వినుకోకుండా 24 గంటల్లో విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చి వచ్చారు.

**గురువారం నెల్లూరులోనే ఉంటారు**

నోటీసులు గురించి కాకాణితో మాట్లాడినప్పుడు బుధవారం సాయంత్రానికి లేదా గురువారం ఉదయం కల్లా నెల్లూరులో అందుబాటులో ఉంటానని స్పష్టంగా చెప్పారు. కావాలంటే పోలీసులు గురువారం నెల్లూరు రావొచ్చని చెప్పారు. ఇలా అక్రమ కేసులు బనాయించి వైసీపీ నాయకులను, కార్యకర్తలను అడ్డుకోవాలని చూడటం అవివేకమే అవుతుంది. కాగా, తాము ఇలాంటి అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎస్టీ జంగాల కాలనీని సందర్శించిన బీజేపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఏప్రిల్ 1)


మార్కాపురం పూల సుబ్బయ్య కాలనీ ఏరియా ఎస్టీ జంగాల కాలనీని బిజెపి నాయకులు సందర్శించారు. బీజెపి మహిళా నాయకులు జి.అల్లూరమ్మ అంబడిపూడి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు వారి సమస్యలను తెలుసుకొని ఎస్టిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి మీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని, ఎల్లవేళలా మా బిజెపి నాయకులు అందుబాటులో ఉంటారన్నారు. దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి ఎస్టీలకు కేటాయించి, ఎన్డీఏ పెద్దలు చరిత్ర సృష్టించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జి.సతీష్ మర్రిపూడి రామకృష్ణ ,గురుమూర్తి, డి కాసిం, అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజను విజయవంతం చేయాలి

### మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 1)

కనిగిరి నియోజవర్గం దివాకరపురం గ్రామానికి బుధవారం 2న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అనంత ముఖేష్ రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పొన్నలూరు మండలం నుంచి ఉదయం 7గంటలకు దివాకరపురం వెళుతున్న సందర్భంగా మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు అందరూ స్వామి, సత్య వెంట ర్యాలీగా బయలుదేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.



## ఉత్సాహభరితంగా వసంత నవరాత్రి మహోత్సవాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

సంతపేట సాయిబాబా మందిరంలో నిర్వహిస్తున్న వసంత నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. ఆధ్యాత్మిక ఉపన్యాసకలు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వసంత నవరాత్రి వైభవంపై ప్రసంగించారు. ఉగాది ప్రారంభంలోనే అమ్మవారిని ప్రకృతి స్వరూపిణిగా భావించి అమ్మవారి ఆరాధన చేయటం వల్ల సమస్థ శుభాలు కలుగుతాయన్నారు. దేవీశరన్నవరాత్రి మహోత్సవాల లాగానే 9 రోజులు అమ్మవారిని తొమ్మిది రూపాల్లో ప్రతిష్టించి అమ్మవారిని వసంత నవరాత్రుల్లో కూడా ఆరాధన చేయాలని కోరారు. ముందుగా మందిరం అధ్యక్షులు అళహరి చెంచలరావు,సెక్రటరీ కృష్ణమోహన్, ఓరుగంటి ప్రసాద్, ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించారు. సుధాకర్ స్వామి, సాయి స్వామి వేద ఆశీర్వచనం అందజేశారు.

## భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధి అనంత్ అంబానీలు జిల్లాకు రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 1)

పీసీపల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి ఈ నెల 2న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రిలయన్స్ ప్రతినిధులు అనంత్ అంబానీ తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా అధికారులు పరిశీలించారు. అనంతరం పర్యటన నిమిత్తం నియమించిన ప్రత్యేక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. హెలిప్యాడ్ ప్రదేశం, సభాస్థలంలో డయాస్, బ్యారికేడింగ్, విఐపి మరియు జనరల్ పబ్లిక్ పార్కింగ్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. చుట్టూ ఉన్న ప్రదేశమును డ్రోన్ కెమెరాతో జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సభా స్థలంలో డయాస్, పార్కింగ్ ఏరియా, హెలిప్యాడ్ నుంచి డయాస్ వరకు ఉన్న రూట్ ను, స్టాల్స్ ప్రదేశమును క్షుణ్ణంగా పరిశీలించి, మంత్రి పర్యటన సజావుగా జరిగేలా భద్రతా, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ వచ్చే ప్రదేశం, వెళ్ళే ప్రదేశం లో ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూమి పూజ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య, సిబ్బంది ఉన్నారు.





## భర్తను కోల్పోయిన మహిళకు నెలరోజుల్లో పెన్షన్ అందజేత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 1)

భర్త యలమందను కోల్పోయి పుట్టెడు బాధలో ఉన్న కాకర్ల వెంకట లక్ష్మమ్మకు నెల రోజుల వ్యవధిలోనే నూతన వితంతు పింఛన్‌ను టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) మంజూరు చేయించడం జరిగింది. సదరు నూతన పింఛన్ నగదును మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పేరం గోవిందరెడ్డి, టీడీపీ నాయకులు బాదం రవి, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నారాయణరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ









(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 1)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఉదయం 8 గంటలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలేపాటి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తార్లపల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ కొప్పుల శ్రీను, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఇబ్రహీం, నాయకులు బంతల పుల్లారావు ఎం.ఎం శర్మ,బిజెపి నాయకులు పివి కృష్ణారావు, శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున మాట్లాడుతూ సంక్షేమానికి సామాజిక భద్రతకు భరోసాని కల్పిస్తూ ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమం నాలుగు వేల రూపాయలను అందజేయడం ఎంతో ఆనందదాయకమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న పెన్షన్‌ను ఏకంగా రూ.4000లకు చేసి ఒకటో తేదీనే లబ్ధిదారులకు అందజేయడం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## కోవూరు నియోజకవర్గంలో పింఛన్‌లు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)

సీఎం చంద్రబాబు నాయకత్వంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి తిరిగి పెన్షన్లు ఇవ్వడం జరిగింది. పెన్షన్ల పంపిణీలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సచివాలయం సిబ్బంది ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

## ఇచ్చిన మాటను నిలుపుకున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

వృద్ధుడికి సొంత నిధులతో పింఛన్ పంపించిన ఎమ్మెల్యే
ఎమ్మెల్యే ఆదేశాల మేరకు
ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 1)
గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కంభం ఎంపీడీవో ఆఫీస్‌లో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కంభం అర్బన్ కాలనీలో నివసిస్తున్న రాచపూడి కృష్ణ వృద్ధాప్యంలో తన అవసరాలకు ఇబ్బందులు ఉన్నాయని పింఛను మంజూరు చేయాలని మన ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని విన్నవించుకోగా ప్రభుత్వం మంజూరు చేసేంత వరకు నేనే నీకు ఆసరాగా ఉంటానని హామీ ఇచ్చిన నేపథ్యంలో మండల పార్టీ అధ్యక్షుడు, కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి రాచపూడి కృష్ణకి రెండవ నెల పింఛన్ రూ.4000 అందజేశారు. తెలుగుదేశం పార్టీ కంభం మండల అధ్యక్షుడు తోట శ్రీనివాసులు, రాచపూడి కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తనకు చేస్తున్న సాయానికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## 303 అభివృద్ధి పనుల పై ఫోన్‌లో అధికారులతో సమీక్షించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఏప్రిల్ 1)
నెల్లూరు రూరల్‌లో జరుగుతున్న 303 అధివృద్ధి పనుల పురోగతిపై నేటి ఉదయం 9 గంటలకు ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి క్షేత్రస్థాయి అధికారుల వద్ద నుంచి ఉన్నతస్థాయి అధికారుల దాకా, కాంట్రాక్టర్ల దగ్గర నుంచి స్థానిక నాయకుల దాకా అందరితో ఫోన్‌లో సమీక్షించారు. ఇప్పటికే 91 పనులు పూర్తయినట్లు 139 పనులు సాగుతున్నట్లు 73 పనులు ఇంకా ప్రారంభం కానట్లు గుర్తించారు. పనులు పూర్తి చేసిన, నిర్మాణ దశలో ఉన్న అధికారులను, కాంట్రాక్టర్లలను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఇంకా ప్రారంభించని 73 పనులు 48 గంటల్లో ప్రారంభించి తీరాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని, మరో 3 రోజుల్లో మళ్ళీ 2వ సారి తానే స్వయంగా లేబరేటరీకి వెళ్తానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేసారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 1)
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం పంచాయతీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంకభూపాలపురం గ్రామంలో గత ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గ్రామంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే గారు గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు. అక్కడ ప్రజలు చెప్పిన సమస్యలను వీలైనంత త్వరలోనే పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గత వైసిపి ప్రభుత్వం లాగా సాకులు చెప్పటం లేదని ఒకటో తేదీనే సెలవు రోజువస్తే ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులు ఆదేశించడం జరిగిందని. ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర దేవ్, ఎమ్మార్వో హమీద్ మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, చుంచు శ్రీనివాసులు, బక్కమంతల మాల్యాద్రి, ప్రగడ మోహన్, కొండారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తాం

కూటమి ప్రభుత్వంతో ప్రజలందరికీ మంచి జరుగుతుంది
స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 1)
కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా జే పంగలూరు మండలం భగవాన్ రాజుపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఉదయం సంక్షేమ పెన్షన్లను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలనీలను సందర్శించిన ఆయన.., స్థానికులతో ముఖాముఖి సంభాషించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, స్థానిక సమస్యలతో పాటు పలు అంశాలను గ్రామస్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న సందర్భంగా అనేక విషయాలను గ్రామస్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దివ్యాంగుల పెన్షన్ పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కొందరు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి ..సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా కాలనీ సందర్శన సందర్భంగా భగవాన్ రాజుపాలెంలో కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేయాలని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరి కొందరు తమకు ఇంటి నిర్మాణంలో ఆర్థిక సహాయం చేయాలని కోరారు. గ్రామస్థుల వినతులపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్న మంత్రి.. రాజుపాలెంలో కమ్యూనిటీ హాల్ , డ్రెయిన్ ల నిర్మాణాలు చేపట్టేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.











## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 1)
మాచర్ల నియోజకవర్గం కొప్పునూరు గ్రామంలో పీహెచ్సీ హాస్పిటల్ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ , వేసికర్స్‌కు మాచర్ల మండలం ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాసరావు యాదవ్ ఉపాధి హామీ ఎపిఓ టి.శ్రీనివాసరావు, డాక్టర్ ఓరుగంటి ప్రవీణ్‌లు ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సూపర్‌వైజర్‌లు సుబ్బాచారి. పద్మావతి , బి అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్ కలివేల మరియదాసు, గుండాల చిన్న శ్రీనివాసరావు, సత్యం, విజయ్, అంకాలు, తదితరులు పాల్గొన్నారు.

## శివాపురంలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 1)
మండలంలోని శివాపురం గ్రామంలో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లు కార్యక్రమాన్ని ఉదయం 7.00 గంటలకు గ్రామ సర్పంచ్ మెట్టు లక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ దండా వెంకటరమణమ్మ వెంకటేశ్వరరెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పింఛన్ల కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను
పరిశీలిస్తూ అధికారులను అప్రమత్తం చేసిన
గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాటి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి
సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన
పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన బాపట్ల జిల్లా ఎస్పీ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఏప్రిల్ 1)
ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో సమర్థవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని గుంటూరు సౌత్ కోస్టల్ జోన్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాటి ఐపీఎస్, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. మంగళవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ కొత్తగొల్లపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “పేదల సేవలో” కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యాటన నిమిత్త సౌత్ కోస్టల్ జోన్ ఐజి, జిల్లా ఎస్పీ స్వయంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సీసీ కెమెరాల ఆధారంగా పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పోలీస్ అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ముందు నుంచే జిల్లా ఎస్పీ అద్భుతమైన ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేసి, నూతన సాంకేతిక విధానాన్ని వినియోగించుకొని హెలిపాడ్ నుండి ప్రజా వేదిక వరకు ప్రతి ఒక్క ప్రదేశం కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మొత్తం బందోబస్తు విదానాన్ని పరిశీలిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధంగా తీసుకున్న చర్యలను ఐజి అభినందించారు. పోలీస్ అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరు ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా సమర్థవంతంగా విధులు నిర్వహించడం వలన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని, హెలిప్యాడ్, సభావేదిక, గ్యాలరీలలో, పార్కింగ్ ప్రదేశాలలో, ట్రాఫిక్ డైవర్షన్ చేసే ప్రదేశాలలో, చెకింగ్ పాయింట్‌లలో, ఇతర సెక్టార్ లలో నియమించిన పోలీస్ అదికారులు, సిబ్బంది వారి విధులు అంకిత భావంతో నిర్వహించడం వలనే ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను బాపట్ల ఎస్పీ అభినందించారు.









## పశువుల తాగునీటి తొట్ల నిర్మాణ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 1)
మండల పరిధిలోని రాజుపాలెం చెరువులో మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఎంపీడీవో ఎన్. విజయ, ఏపీవో ఎస్‌కె. అబ్దుల్లా, ఆధ్వర్యంలో పశువుల తాగునీటి తొట్ల నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ, ఏపీవో ఎస్‌కె. అబ్దుల్లా, టిఏ చెన్నయ్య, రాజుపాలెం టిడిపి నాయకులు కె. బ్రహ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, మేటీ చెంచయ్య, కూలీలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, ఏప్రిల్ 1)
గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామ పంచాయతీ 54 పోలింగ్ కేంద్రం పరిధిలో స్థానిక జుమ్మా మసీదు , చిన్న మసీద్ పరిసర ప్రాంతాల్లో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఒకటో తారీకు పొద్దున్నే వచ్చి పింఛన్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని కూటమి ప్రభుత్వం చాలా బాగా పొద్దున్నే పింఛన్లు పంపిణీ చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫఠాన్, నాగూర్ అలీ ఖాన్, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సిఎం చంద్రబాబునాయుడు
# బాపట్ల జిల్లా పర్యటన దృశ్యమాలిక